80)శ్రీ

ప॥ అన్నిటికి నొడయడవైనశ్రీపతివి నీవు। యెన్నరాదు మాబలగ మెంచుకో మాపౌజు॥

చ॥ జ్ఞానేంద్రియము లైదు శరీరిలోపల। ఆనక కర్మేంద్రియము లైదు।
తానకపుకామక్రోధాలవర్గము లారు। యీానెలవు పంచభూతాలెంచు మాపౌజు॥

చ॥ తప్పనిగుణాలు మూడు తనువికారము లారు। అప్పటి మనోబుద్ధ్యహంకారాలు।
వుప్పతిల్లువిషయము లుడివోని వొక అయిదు। యిప్పటి మించేకోపము యెంచుకో మాపౌజు॥

చ॥ ఆకలి దప్పియును మానావమానములును। సోకినశీతోష్ణాలు సుఖదుఃఖాలు।
మూకగమికాడ నేను మొక్కెద శ్రీవేంకటేశ। యేకటార గడపేవా నెంచుకో మాపౌజు॥